

# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 128 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 08, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# విద్యార్థులు బలిపశువులు !




కన్నీరు పెడుతున్న కాకతీయ విద్యార్థులు

- అధికారుల అహంకారపు రాజకీయాల మధ్య నలిగిపోతున్నారు
- పనికిమాలిన అధికారుల చేతుల్లో ప్రాణాల పోగొట్టుకుంటున్నారు
- అధికారుల స్వార్థానికి బలౌవుతున్న విద్యార్థులు
- అధికారుల మోజంత అక్రమ సంపాదన మీదనే
- విద్యార్థులను ఎంత వేధిస్తే అధికారులకు అంత లాభం
- వరుస సావులతో వణికి పోతున్న విద్యార్థులు
- "ఇస్తారా"కు అవినీతి విశ్వవిద్యాలయమంతా పాకుతుంది
- అర్హత లేని రిజిస్ట్రార్ అసమర్థత వల్లే ఇదంతా జరుగుతుంది
- రక్తాలు కారేలా దాడులు జరుగుతున్న కీచకుని మాటకు విలువిస్తున్న రిజిస్ట్రార్
- పదవుల మోజులో పడి విద్యార్థుల ప్రాణాలు తీస్తున్నారు
- డాక్టర్ బరిగెల శివ




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కాకతీయ విశ్వవిద్యాలయం కన్నీరు పెడుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. అవినీతి అక్రమాల్లో మునిగితేలుతున్న అధికారుల వల్ల విద్యార్థులు విద్యార్థుల నిండు ప్రాణాలు బలిగొనబడుతున్నాయని హెచ్చరించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించాల్సిన అధికారులు కీచకుడు నిర్వహించే పనికిమాలిన కార్యక్రమాల్లో తరగతులన్నీ మూసివేస్తూ టెక్నికల్ విద్యార్థిని విద్యార్థులను సమావేశాలకు పిలిపించుకుంటూ వాళ్ళ చదువులను దుర్మార్గంగా నాశనం చేస్తున్నారని హెచ్చరించారు.వరుస సావులతో కన్నీరు మున్నీరు అవుతున్న విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు విశ్వవిద్యాలయ పరిస్థితిలను చూసి ఓకింత జడుసుకుంటున్నారని హెచ్చరించారు.దానికి అంతా కారణం అధికారులు పదవులు మోజులో పడి పైస సంపాదన మోతులో పడి విద్యార్థులను గాలికి వదిలేస్తున్నారని ముఖ్యంగా అధికారుల పర్యవేక్షణ లేక విద్యార్థులు విచ్చలవిడిగా తిరుగుడుకు అలవాటు పడుతున్నారని అందులో భాగంగానే అధికారుల ఇష్టారాజ్యపు పరిపాలనను కొనసాగిస్తూ నిమిత్తమాత్రపు పనులను కూడా ప్రభుత్వం పై నెట్టివేస్తూ చీటికిమాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యా కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అధికారిని యోగితా రానా పేరు చెబుతూ విద్యార్థులను తీవ్రంగా వేధిస్తూ మనోవేదనకు గురి చేస్తూ ప్రాణాలు పోయేంత వరకు సమస్యలను సాగదీస్తూ

- మిగతా 2లో..



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్

హైద్రాబాద్, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)

అవినీతికి అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో కొనసాగుతున్న ఏసీబీ దాడుల్లో మరో కీలక అధికారి చిక్కాడు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలో పనిచేస్తున్న అసోసియేట్ డీన్ మంతని గోవర్ధన్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల ప్రకారం, ఒక విత్తన కంపెనీ లైసెన్స్ మంజూరు కోసం బాధితుడు మార్చి 2025లో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే సంబంధిత ప్రక్రియలో అధికారులు

- మిగతా 2లో..



## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



2

## ఆన్ స్క్రీన్ ఎవాల్యుయేషన్ కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్రలో మైలురాయి

4

## మచిలీపట్నంలో మరగుజ్జు యువకుడ్ని ప్రేమించి పెళ్లాడిన యువతి



6





## హెడ్ కానిస్టేబుల్ రేవతి..

సాత్తాన్‌కుళం లాకప్ డెత్ కేసులో తొమ్మిది మంది తోటి పోలీసులకు ఉరి శిక్ష పడటానికి కారణమైన కీలక సాక్షి

ఆ తొమ్మిది మందికి మరణశిక్ష ఖరారు చేస్తూ మదురై సెషన్స్ కోర్టు సంచలన తీర్పు

2020 లాక్ డౌన్ లో మొబైల్ షాప్ తెరిచి ఉంచారని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు పెట్టడంతో మరణించిన తండ్రికొడుకులు

తండ్రి కొడుకుల మరణానికి కారణమైన తొమ్మిది మంది పోలీసులకు మరణశిక్ష వేసిన మదురై సెషన్స్ కోర్టు తీర్పు

2

జై భీమ్ POWER OF PEOPLE

# హెడ్ కానిస్టేబుల్ రేవతి..

**సాత్తాన్‌కుళం లాకప్ డెత్ కేసులో తొమ్మిది మంది తోటి పోలీసులకు ఉరి శిక్ష పడటానికి కారణమైన కీలక సాక్షి**

**ఆ తొమ్మిది మందికి మరణశిక్ష ఖరారు చేస్తూ మదురై సెషన్స్ కోర్టు సంచలన తీర్పు**

**2020 లాక్ డౌన్ లో మొబైల్ షాప్ తెరిచి ఉంచారని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు పెట్టడంతో మరణించిన తండ్రికొడుకులు**

**తండ్రి కొడుకుల మరణానికి కారణమైన తొమ్మిది మంది పోలీసులకు మరణశిక్ష వేసిన మదురై సెషన్స్ కోర్టు తీర్పు**

**(తమిళనాడు జై భీమ్ న్యూస్)**

ఒక సందర్భంలో మనసాక్షి ఎలా వ్యవస్థ కంటే పెద్దదవుతుందో చూపించిన ఒక అద్భుతమైన ఉదాహరణ. తమిళనాడులో జరిగిన ఆ లాకప్ మరణాలు దేశాన్ని కుదిపేసిన ఘటన. కానీ ఆ దారుణం బయటకు రావడానికి కారణం రేవతి. సంఘటన జరిగిన తర్వాత స్టేషన్‌లో పరిస్థితి ఎలా ఉందంటే జరిగినది బయటికి రాకూడదనే ఒక ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. సాక్ష్యాలను తుడిచేయాలి, కథను మార్చాలి.ఇవే ప్రధాన లక్ష్యాలుగా మారిపోయాయి. ఇలాంటి సమయంలో చాలా మంది పోలీసులు సైలెంట్‌గా ఉండటాన్నే సేఫ్‌గా భావిస్తారు. కానీ రేవతి ఆ ఆప్షన్ తీసుకోలేదు ఆమెకి అది కేవలం డ్యూటీ విషయం కాదు... తన కళ్లముందు జరిగిన దారుణానికి స్పందించాల్సిన బాధ్యత. తోటి సిబ్బంది ఒకవైపు.పై అధికారుల ఒత్తిడి మరోవైపు... ఇలాంటి పరిస్థితిలో నిలబడటం అనేది చిన్న విషయం కాదు. అయినా ఆమె వెనక్కి తగ్గలేదు. మేజిస్ట్రేట్ ముందు చెప్పిన ప్రతి విషయం కేసు దిశనే మార్చింది. అది కేవలం ఒక స్టేట్మెంట్ కాదు... ఆ రాత్రి జరిగిన వాస్తవానికి మొదటి స్పష్టమైన రూపం. పోలీసులు స్టేషన్‌ను శుభ్రం చేసి సాక్ష్యాలను తుడిచివేసినా, ఆమె అత్యంత చాకచక్యంగా గోడల మూలల్లో, టేబుళ్ల కింద మిగిలిపోయిన రక్తపు మరకలను గుర్తించి మేజిస్ట్రేట్‌కు చూపించారు. ఈ రక్తపు చుక్కలే నిందితుల నేరాన్ని శాస్త్రీయంగా నిరూపించడంలో ప్రధాన భూమిక పోషించాయి. సీసీటీవీ ఫుటేజీని మాయం చేసినా, ఆమె తన జ్ఞాపకశక్తితో సంఘటనలు జరిగిన సమయాలను పూసగుచ్చినట్లు వివరించి దర్యాప్తుకు దిక్సూచిలా నిలిచారు.ఇది సాధారణ విషయం కాదు. అదే వ్యవస్థలో ఉండి, అదే వ్యవస్థకు వ్యతిరేకంగా నిజం చెప్పడం అంటే చాలా పెద్ద నిర్ణయం. అయినా ఆమె వెనక్కి తగ్గలేదు. ఆమె చెప్పిన విషయాల ఆధారంగా కేసు బలపడింది. కోర్టు కూడా ఆమె భద్రతపై దృష్టి పెట్టి ప్రత్యేక రక్షణ కల్పించింది. అది ఆమె చెప్పిన నిజానికి వచ్చిన గుర్తింపు.రేవతి చేసిన పని గొప్పగా చూపించాల్సిన అవసరం లేదు. ఆమె చేసింది చాలా సింపుల్ – జరిగినదాన్ని దాచలేదు.కానీ అదే సమయంలో చాలా మంది చేయలేని పని అదే. సాత్తాన్‌కుళం కేసులో న్యాయం జరగడానికి కారణాలు చాలా ఉండొచ్చు.కానీ నిజం బయటికి రావడానికి కారణమైన పేరు ఒక్కటే రేవతి. **హ్యాట్సాఫ్ హెడ్ కానిస్టేబుల్ రేవతి.**

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వ్యవసాయ విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్

మొదటి పేజీ తరువాయి

జాప్యం చేయడంతో, తన పనిని త్వరగా పూర్తిచేయించుకోవడానికి అసోసియేట్ డీన్ గోవర్ధన్‌ను ఆశ్రయించాడు. ఈ క్రమంలో గోవర్ధన్ లైసెన్స్ ఇప్పించేందుకు రూ.1,25,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు ముందుగా రూ.25,000ను యూపీఐ ద్వారా చెల్లించగా, మిగిలిన రూ.1 లక్షను ఇవ్వాలని గోవర్ధన్ ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా మంగళవారం ఏసీబీ అధికారులు ఉచ్చుపన్నీ, గోవర్ధన్‌ను లంచం స్వీకరిస్తున్న సమయంలోనే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా, ఎల్బీనగర్‌లోని గోవర్ధన్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాల్లో మరిన్ని ఆధారాలు లభించే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనతో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అవినీతి వ్యవహారాలపై మరింత చర్చ మొదలైంది. ప్రజాసేవలో ఉన్న అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ (మా) ఆధ్వర్యంలో




**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

కోటిలోని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా.హెడ్ ఆఫీస్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ లా డిపార్ట్మెంట్. గారిని కలిసి రాష్ట్రము లోని అన్ని ఎస్ బి ఐ బ్యాంక్ లో మాదిగ న్యాయవాధులను ప్యానల్ అడ్వకేట్ లు గా నియమించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది..దానికి సీజీమ్ (లా) గారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఎస్ బి ఐ లోనే కాకుండా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ రంగ బ్యాంక్ లలో మా మాదిగ న్యాయవాదులకు ప్రతినిధ్యం లేకపోవడం దురదుష్టకరమని మా న్యాయవాదూలకు కచ్చితంగా ప్యానల్ అడ్వకేట్ గా అవకాశం కల్పించాలని మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ వ్యస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ కుమార్ గారు, సీజీమ్ ని కోరడం జరిగింది, ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోమలపల్లి శివకాంత్, అడ్వయిజర్ లాయర్ మల్లన్న మరియు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరపాగ పరశురామ్. మరియు కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.

# విద్యార్థులు బలిపశువులు

మొదటి పేజీ తరువాయి

పాకులాడుతున్నారని అలాంటి చాతగాని పాలన నిర్వహించే బదులు రాజీనామాలు చేసి తప్పుకుంటే బాగుంటుందని ఆ విధంగానైనా విశ్వవిద్యాలయానికి మేలు జరుగుతుందని భావించాల్సి ఉంటుందన్నారు.కేయూలో జరుగుతున్న ప్రతి అడ్డమైన పనికి కీచకుడే కారణమని విశ్వవిద్యాలయ విద్యార్థి సమాజం గట్టిగా వాదిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పదవుల మీద పదవులు కట్టబెడుతూ కీచక రాక్షసుని చేష్టలతో విద్యార్థులను హరిగోస పెట్టుకుంటున్నారని విపరీతంగా మండిపడ్డారు.రక్తాలు కారెలా దాడులు జరుగుతున్నా పట్టింపు లేకుండా కేయూ రిజిస్ట్రార్ కీచకున్ని సన్నిహిత సోపతునిగా ఒకరికొకరు ఫెవికాల్ బంధంలో అతుక్కుపోయి కేసులు కాకుండా విద్యార్థులపై వరుస దాడులకు ప్రేరేపిస్తున్నట్లు వ్యవహరిస్తుండగా వీటన్నిటిని గమనిస్తున్న వీసీ మౌనం వహిస్తూ ఇటు రిజిస్ట్రార్ అటు కీచకుడు ఆడుతున్న డ్రామాలలో విద్యార్థులను రక్షించలేక విద్యార్థుల సంక్షేమాన్ని అభివృద్ధి పరచలేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితిలు కొనితెచ్చుకుంటున్నాడన్నారు. అవినీతిపరులంతా పదవుల మీద పదవులు సాధిస్తుంటే వీసీ మాత్రం ఒక్కడే ఉండి ఏం చేయగలరంటూ తన మౌన ప్రదర్శనను గుర్తు చేశారు.రెండు గేట్ల మధ్య పరిష్కారం కావలసిన ప్రతి చిన్న సమస్యను రిజిస్ట్రార్ సాగదీస్తూ తన అర్హత లేని పాలనతో తన అసమర్థత పాలనతో సమస్యలన్ని కుప్పలు కుప్పలుగా తయారు చేసి పెడుతూ చేతులు దులుపుకుంటున్నాడని ప్రతి సమస్యను తనకు సంబంధం లేదు అంటూ వీసీ పై నెట్టేస్తూ తన కుర్చీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఇప్పటికైనా రిజిస్ట్రార్ ఆడిస్తున్న రాజకీయాల్లో ఇరుక్కోవద్దని వీసీకి సూచించారు. ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల జీవితాలు ఆట వస్తువుల కన్న అధ్వానంగా మారిపోయాయని యూనివర్సిటీలను బలోపేతం చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చదువుతున్న కోర్సులకు వాళ్లే ఫీజులు చెల్లించుకోవాలని హుకుం జారీ చేయడం వెనకాల విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేయాలనే బలమైన సంకల్పం దాగుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.విద్యార్థులకు ప్రభుత్వం నేరుగా చెల్లిస్తామని తెలుపుతున్న ఫీజులు వచ్చేది ఎప్పుడో పోయేది ఎప్పుడో తెలియదు కానీ విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువులు అన్నిటిని మార్గమధ్యలోనే నిలిపి వేసుకుంటున్నారని వాటి ఆధారంగా విద్యార్థులు అంతా చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని ఇంతకుముందు ఎప్పుడు ఇలాంటి ప్రభావాలను విశ్వవిద్యాలయంలో చూసి ఉండలేమన్నారు.దీన్ని ఆసరాగా తీసుకున్న కీచకుడు వాడి దందాను కొనసాగించడం కోసం విద్యార్థి సంఘాలను గ్రూపులుగా తయారు చేసుకొని పనికిమాలిన మీటింగ్ లన్ని నిర్వహించుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతుంటే కీచకుడు ఆడిస్తున్న ఆటలలో అధికార వర్గం చప్పట్లతో చెలరేగిపోతున్నారని దీన్ని బట్టి చూస్తే అవినీతి అక్రమాలు జైలు జీవితాలు గడిపినోనికున్నంత స్వేచ్ఛ నిజాయితీగా బతకినోనికి లేదనేది పచ్చి నిజం లాగా మారిపోయిందన్నారు పైగా రిజిస్ట్రారే దగ్గరుండి బూతులు తిట్టమని ప్రేరేపిస్తుంటే ఇక వాళ్ల ఆగడాలకు హద్దులు ఎక్కడ ఉంటాయంటూ హెచ్చరించారు.సభ్య సమాజం విశ్వవిద్యాలయాన్ని పసిగడుతుందన్న సిగ్గు శరం లేకుండా అధికార పదవులను అడ్డం పెట్టుకొని అందినంత దోచుకుంటూ విశ్వవిద్యాలయాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఇదంతా గమనించిన వీసి కాకతీయ విశ్వవిద్యాలయ దుర్మార్గపు రాజకీయాలను ఒంట పట్టించుకోక ప్రభుత్వంతో మమేకమై కాస్తంత నిధులు తెప్పిస్తూ ప్రాజెక్టు తెప్పిస్తూ హాస్టల్స్ భవన నిర్మాణాలకు పునాదులు వేస్తూ వ్యక్తిగత అభివృద్ధిని మెరుగుపరచుకుంటున్నాడని తెలిపారు.విశ్వవిద్యాలయంలో ఎఫ్ఆర్ఎస్ విధానం పరిపాలన అధికారులకు లేకపోవడం వల్ల కీచకుని దందా సునయాసమైపోతుందని ఎక్కడపడితే అక్కడ స్వేచ్ఛగా వికృతంగా యదేచ్ఛగా తిరుగుతూ కాకతీయ విశ్వవిద్యాలయాన్ని నాశనం 16పాళ్ళు చేసే వరకు వానికి కుతి తీరేలా లేదని హెచ్చరించారు.అధికారులను ప్రశ్నిస్తుంటే విద్యార్థుల ప్రాణాలు తోడిస్తున్నారని వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై పచ్చి బూతులతో విరుచుకుపడుతున్నారని అధికార మదాన్ని అధికార బలుపును అడ్డం పెట్టుకొని జర్నలిస్టులను కూడా బూతులు తిట్టే కుసంస్కృతి కలిగిన దిగజారుడు బతుకులకు అలవాటు పడుతున్న కీచక అధికారుల నిర్వాహకం విశ్వవిద్యాలయ సంపదను దోచుకోవడానికి అధికార పదవులను కాపాడుకోవడానికి మాత్రమే పనికి వస్తుందని గుర్తు చేశారు.మాట్లాడితే 24 గంటలు విశ్వవిద్యాలయాన్ని పట్టుకొని పనిచేస్తున్నామంటూ తెగ బిల్డప్పులు ఇచ్చుకుంటుండగా విద్యార్థి సంక్షేమ పరంగా గాని ఉద్యోగ సంక్షేమ పరంగా గాని పాఠ్యాంశ అభివృద్ధి సంక్షేమ పరంగా గానీ పరిశోధన సంక్షేమ పరంగా గాని విశ్వవిద్యాలయం ఎంత వెనుకబడిపోయిందో కేయూ అధికారులకు ఎందుకు అర్థం కావడం లేదు అంటూ సూటిగా అడిగారు.కేయూలో చిన్నదానికి కమిటీలు వేసే అధికారులు కీచకుని పై కమిటీ వేయడానికి ఎందుకు జరుపుకుంటున్నారంటూ సూటిగా నిలదీశారు.దీన్నిబట్టి చూస్తే అక్రమ దందాలో అందరూ ఆరితేరిపోతున్నారని కేయూలో ఇద్దరు ముగ్గురు ఆచార్యులు మినహాయిస్తే మిగతా వాళ్ళందరూ ఆడ మగ తేడా లేకుండా దోపిడీకి ఎగబడుతున్నారని అక్రమాలకు ఎగబడుతున్నారని విద్యార్థుల ప్రాణాలు తీయడానికి వెనకాడడం లేదని ముఖ్యంగా విశ్వవిద్యాలయ వ్యాప్తిగా విద్యా ప్రమాణాల కన్నా రాజకీయ ప్రమాణాలను ఎక్కువగా బలోపేతం చేస్తున్నారని దానికి ప్రధాన కారణం ఆరు నెలలుగా కీచక పర్వం కొరకరాని మంచి పోషిస్తున్న దాడులు కొయ్యల తయారైనాయని దానికి ప్రధాన కారణం కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అంటూ హెచ్చరించారు.ఏ ప్రభుత్వ శాఖలోనైనా తప్పులకు పాల్పడుతున్న అధికారులను తక్షణపాటుగా శిక్షిస్తూ చర్యలు చేపడుతూ కఠినంగా వ్యవహరించే ఉన్నతాధికారులను చూసాము గాని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్ని అక్రమాలకు పాల్పడితే ఎంత మంది మహిళలను వేధిస్తే ఎంత అవినీతికి పాల్పడితే ఎంత తనివి తీరా విశ్వవిద్యాలయాన్ని నాశనం చేస్తే అన్ని ఎక్కువ పదవులు లభిస్తాయి అని అలాంటి పదవులను కట్టబెట్టే నీచమైన సంస్కృతి కాకతీయ విశ్వవిద్యాలయంలో పెరిగిపోతున్నందుకు విశ్వవిద్యాలయమే కాదు బయటి సమాజం కూడా బాధపడుతుందన్న సంగతిని బలుపెక్కిన ఒకరిద్దరు అధికారులు గుర్తించలేకపోవడం గమనార్హంగా ఉందన్నారు.వరుస ప్రాణాలతో కన్నీరు పెడుతున్న కాకతీయ విశ్వవిద్యాలయాన్ని చూసి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఎంతో వేదన పడుతున్నారని రాత్రుల పూట తమ తమ పిల్లలకు ఏం జరుగుతుందోనని మనోవేదన చెందుతున్నట్లుగా కేయూలో వరుసగా ప్రాణాలు పోతున్న విద్యార్థుల ఆత్మఘోషలు తెలియజేస్తున్నాయన్నారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న ఇటు కీచకుడు అటు రిజిస్ట్రార్ శ్రీవిద్య ఆత్మహత్య మరణ కేసులో ఆడుతున్న డ్రామాలన్నీ, ఆడిస్తున్న రాజకీయాలన్నీ ఏదో ఒక రోజు బయటకు వస్తాయని పదవి విరమణ పొంది ఇంట్లో దాక్కున్న అట్టి కేసు ఆధారాలు వాటిని దాచిపెడుతున్న మూలాలు బయటకు లాక్కొని వస్తాయని అధికారం ఉంది కదా అని బలుపెక్కిన పనులు చేయడం మాని సమాజం గమనిస్తుందన్న నీతిని ఇకనైనా కనపరచకపోతే మన పిల్లలకు కూడా అదే గతి పడుతుందని సంగతిని మర్చిపోవద్దన్నారు.అధికారం ఉన్నది అహంకారాన్ని బలుపును పెంచుకోవడానికి కాదు గాని వీలైనంత మేర తగ్గించుకొని పేద విద్యార్థులకు సహాయం చేయడానికి మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ప్రభుత్వం హెచ్చరించిన ప్రభుత్వ పెద్దలు హెచ్చరించిన మంత్రులు హెచ్చరించిన ప్రజాస్వామ్యవాదులు హెచ్చరించిన ప్రజా సంఘాలు హెచ్చరించిన నిజాయితీ కలిగిన జర్నలిస్టులు హెచ్చరించిన అధికారులకు ఇంచంతైనా బలుపు తగ్గకపోవడం అధికార దుర్వినియోగానికి నిదర్శనం అన్నారు.ఎంతటి దోపిడీకి పాల్పడితే అంతటి వీరులంగా ఎంతటి అణిచివేతకు పాల్పడితే అంతటి నిజాయితీపరులంగా చలామణి కావచ్చుననే దురాశ దుర్బుద్ధి అధికారులకు ఉండకూడదని హెచ్చరించారు.ముక్కు పచ్చలారని విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్న అధికారులారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.ఇంజనీరింగ్ కళాశాల కెనాల్ బ్రిడ్జిపై ఫెన్సింగ్ నిర్వహించాలని జై భీమ్ సంస్థ గత ఐదు సంవత్సరాలుగా మొత్తుకుంటూనే ఉందని ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ప్రాణాలు నీళ్లలో కలిసిపోతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.రోజంతా వీసిని మభ్యపెట్టడానికి తప్పుతో పట్టించడానికి చాడీలు చెప్పడానికి నీతిమాలిన రాజకీయాలకు పాల్పడడానికి మాత్రమే సమయం కేటాయిస్తున్న దుర్మార్గపు అధికారులంతా విద్యార్థుల సంక్షేమంపై కాస్తయినా మనసు పెడితే విద్యార్థుల బతుకులు బాగుపడేవని హెచ్చరించారు.అధికార బలుపు చూసుకొని ఎంతకాలం రెచ్చిపోతారో తెలవదు గాని పదవులు శాశ్వతం కాదని మాత్రం అధికారులు గుర్తించకపోవడం వికృతి చేష్టల్లో వీగిపోతున్నట్టుగా ఉందన్నారు.కేయూ పరిపాలన అధికారంలో భాగంగా వీసీ తన క్యాబినెట్లో పనికిమాలిన, అసమర్థులైన అవినీతిపరులైన అక్రమార్కులైన కీచకుడైన వ్యక్తులను మాత్రమే ప్రావీణ్యులుగా పరిగణిస్తూ అధికార పదవులలో మార్చి మార్చి వాడుకుంటున్నారని దానివల్ల విశ్వవిద్యాలయానికి ఒరిగిందేమీ లేకపోగా పెద్దగా లాభం జరిగే ఆస్కారం ఏమాత్రం లేదన్నారు.విద్యార్థుల సంక్షేమం పట్ల వీసీ ఒక్కడు పాటుపడుతుంటే అధికారులంతా సంపాదన ముసుగులో రాటు తేలి తేలిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రతి విభాగానికి అవసరాన్ని బట్టి అధికారులను నిర్ణయించుకునే అవకాశం ఉంటున్నప్పటికిని రాజకీయ ప్రతిభతో కొంతమంది అక్రమ ప్రతిభతో మరికొంతమంది అవినీతిపరులంతా నిజాయితీపరులమంటూ నమ్మవలకడంలో మరికొంతమంది పదవులు దక్కించుకుంటూ పాలనను పక్కదారి పట్టించడమే కాకుండా కేవలం విద్యార్థుల సంక్షేమాన్ని మాత్రమే నాశనం చేసే విధంగా పావులు కలుపుతున్నారని గత 17 నెలలుగా కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిపాలనే దానికి సాక్షాత్తు నిదర్శనమన్నారు.వీసి త్వరగా మేల్కొని ప్రతిభ కలిగిన ఓఎస్డిని ఏ విధంగా నియమించుకున్నాడో అర్హత లేని రిజిస్ట్రార్ తక్షణమే తొలగించి అనుభవజ్ఞుడు పరిపాలనలో నిజాయితీపరుడు సమస్యల పరిష్కారంలో అంతులేని ప్రతిపను కనపరిచే ఆచార్యుని నియమించుకొని విశ్వవిద్యాలయాన్ని కాపాడాలని విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు నిరుద్యోగ సంఘాలు కోరుతున్నాయన్నారు.లేదంటే శ్రీవిద్య కేసులో జరుగుతున్న అక్రమాలే మిగతా విద్యార్థులకు చుట్టుకొని వరుసప్రాణాలతో విద్యార్థులంతా విలవిలలాడాల్సి వస్తుందని దానిని గమనించైనా వీసీ ముందడుగు వేస్తాడని ఆకాంక్షిస్తున్నమన్నారు.

**కేయూలో కీచకుడి దందే కీలకం త్వరలో...**

## ఆర్టీఏ అధికారి చొరవను ప్రశంసించిన మంత్రి నారా లోకేశ్

**విజయవాడ, జై భీమ్ న్యూస్**




బస్సు ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలనే విషయంపై ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు ఓ అధికారి చూపిన చొరవను మంత్రి నారా లోకేశ్ అభినందించారు. కృష్ణా జిల్లా ఉయ్యూరులో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ (ఎంవీఐ) సిద్దిఖ్ చేపట్టిన వినూత్న అవగాహన కార్యక్రమం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా, దీనిపై మంత్రి స్పందించారు. ఉయ్యూరు సమీపంలో ఓ ప్రైవేట్ బస్సును ఆపిన ఎంవీఐ సిద్దిఖ్.. నేరుగా బస్సులోకి వెళ్లి ప్రయాణికులతో మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. 'ప్రమాదానికి గురైనప్పుడు, మంటలు వ్యాపిస్తున్నపుడు లగేజీ, వస్తువుల కోసం చూడొద్దు. వాటి కోసం విలువైన సమయాన్ని వృథా చేయొద్దు. వస్తువుల కంటే మీ ప్రాణాలే ముఖ్యం. వెంటనే బస్సు దిగి సురక్షిత ప్రాంతానికి వెళ్లాలి' అని ఆయన సూచించారు. ప్రయాణం ప్రారంభంలోనే ఎమర్జెన్సీ డోర్ ఎక్కడ ఉందో చూసుకోవాలని, దాన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను మంత్రి నారా లోకేశ్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. 'ప్రయాణికుల భద్రతపై ఈ అధికారి చూపిస్తున్న చొరవ అభినందనీయం. ఇలాంటి చిన్న జాగ్రత్తలే ఎంతోమంది ప్రాణాలను కాపాడతాయి' అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు పాటించాలని, ఈ వీడియోను అందరితో పంచుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా, అధికారులు నేరుగా ప్రయాణికులకు అవగాహన కల్పించడంపై ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ఇది భారత్ గర్వించదగిన క్షణం: సీఎం చంద్రబాబు

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ అణు రియాక్టర్ (ౡఫీదీ=) క్రిటికాలిటీని సాధించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణమని, దేశ పౌర అణు ప్రస్థానానికి ఇదొక గొప్ప ప్రోత్సాహమని ఆయన అన్నారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "భారత అణు కార్యక్రమం రెండో దశలో ఇది ఒక కీలక ముందడుగు. ఈ విజయంతో మన దేశంలో ఉన్న విస్తారమైన థోరియం నిల్వలను మూడో దశలో వినియోగించుకోవడానికి మరింత చేరువయ్యాం" అని వివరించారు. ఈ పరిణామం దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు మార్గాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇంధన భద్రత దిశగా దేశం బలమైన అడుగులు వేస్తోందని చంద్రబాబు ప్రశంసించారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడంలో ఇటువంటి విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు.



# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో అవగాహన ర్యాలీ, సమావేశం, హెల్త్ క్యాంప్






**వరంగల్, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో విస్తృత స్థాయిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మంగళవారం ఉదయం ఎంజీఎం ఆసుపత్రి నర్సింగ్ కళాశాల వద్ద నుండి ఎంజీఎం కూడలి వరకు ఆరోగ్యమే మహా భాగ్యం అనే అంశంపై నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీ ఎంజీఎం కూడలి మీదుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్ వరకు కొనసాగింది. మార్గమధ్యంలో ఎంజీఎం కూడలి వద్ద మనవహారం కార్యక్రమం నిర్వహించి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని నినాదాల ద్వారా ప్రజలకు, బాటసారులకు చేరవేశారు. అనంతరం ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ "టుగెథర్ ఫర్ హెల్త్ -- స్టాండ్ విత్ సైన్స్" అనే థీమ్‌ను ప్రస్తావిస్తూ, ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఆరోగ్యం అనేది కేవలం వ్యాధుల లేమి మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలగలిపిన సమగ్ర స్థితి అని పేర్కొన్నారు. ప్రజలు సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, మిల్లెట్ ఆహారం, పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణిస్తూ యోగా, ధ్యానం వంటి పద్ధతులను అనుసరించాలని సూచించారు. సీజనల్, జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్ ఆరోగ్యకర జీవన విధానంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి యాక్టివ్ జీవనశైలిని ప్రోత్సహించారు. డీసీవో నీరజ మానసిక–శారీరక ఆరోగ్య సమతుల్యతపై అవగాహన కల్పించారు. డిహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు రసాయనాలు లేని ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఎంజీఎం ఆసుపత్రిలో జిల్లా అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు తదితరులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అందరితో ఆరోగ్య సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు ఏపీ మాదిరిగా పెన్షన్ ఇవ్వాలి

**ప్రాచీన డప్పుకళకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి**
**డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర సమావేశంలో**
**కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**

**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

ప్రాచీన కళగా పేరొందిన డప్పు కళకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిచ్చి పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డప్పు కళాకారులకు 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని తెలంగాణ ప్రభుత్వం కూడా డప్పు కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. మంగళవారం హనుమకొండ సుందరయ్య భవన్ లో డప్పు కళాకారుల రాష్ట్రస్థాయి సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెమిడాల పర్శరాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి ప్రజలకు ఒక సారథిగా వారధిగా ప్రచార సాధనంగా ఉన్న డప్పు కళకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు.. దళితులను అంటరాని వాళ్ళుగా చూస్తున్న సమాజంలో డప్పు కళను కూడా అంటరాని కళగా అవమానిస్తున్నారని చెప్పారు. శుభ అశుభ కార్యక్రమాలు ఉత్సవాలు జాతరలు పండుగలు అన్నిటికి ముందు ఉండే డప్పు కళాకారుడికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ 7,000 రూ. లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డప్పు కళాకారులందరికీ వెంటనే డిజిటల్ గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు కేవలం వృద్ధులకే కాకుండా, వృత్తిని నమ్ముకున్న చురుకైన డప్పు కళాకారులందరికీ నెలవారీ గౌరవ వేతనం అందించాలన్నారు. డప్పు కళాకారులకు ఉచితంగా ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు డప్పులు, గజ్జలు మరియు ప్రదర్శనలకు అవసరమైన డ్రెస్ కోడ్ కిట్లను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలన్నారు ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు, ఉత్సవాలు మరియు సాంస్కృతిక వేడుకల్లో డప్పు కళాకారులకు ప్రదర్శన ఇచ్చే అవకాశం కల్పించాలాన్నారు జిల్లా కేంద్రాల్లో డప్పు కళాకారుల కోసం ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాలు నిర్వహించాలని డిమాడ్ చేశారు.డప్పు కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,ఆర్టీసీ బస్సులలో డప్పు కళాకారులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని కోరారు.. కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ డిపిఆర్ఓ ద్వారా డప్పు కళాకారులకు సంక్షేమ పథకాల ప్రచార క్యాంపెయిన్ లో భాగస్వాములను చేయాలని తగిన పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు నందిగామ కృష్ణ గుర్రం దేవేందర్ రాష్ట్ర కమిటి దొనక దర్గయ్య సోమారపు ఎల్లయ్య డప్పు శ్రీను కాశిపాక రమేష్,సాంబయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...



## కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను కలిసిన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ ప్రతినిధులు



**(కేయూ జై భీమ్ న్యూస్)**

డిసెంబర్ నెలలో నిర్వహించనున్న "ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 209 వ వార్షిక సమావేశం" ను డిసెంబర్ 27, 28, 29 తేదీలలో యూనివర్సిటీలో నిర్వహించే అవకాశాలు, వసతులు మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించడానికి ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ ప్రతినిధి బృందం యూనివర్సిటీని సందర్శించింది. ఈ సందర్భంగా ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ చీఫ్ కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్ ఠాకూర్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ నారాయణన్, సౌత్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ వైస్ చాన్సలర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, యూనివర్సిటీ వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ విభాగ ఆచార్యులు మరియు డీన్, సోషల్ సైన్సెస్ ఆచార్య బి. సురేష్ లాల్ గారు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ ఉద్యోగ విరమణ చేసిన దామెర ప్రకాశం ను సన్మానించిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్

**(కేయూ జై భీమ్ న్యూస్)**

"ప్రశాంత జీవనవిధానం ఉద్యోగ విరమణ తరువాత" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నేటి సాయంత్రం, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అద్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని మార్చి 31 న, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు నుంచి ఉద్యోగ విరమణ చేసిన క్లర్క్ కం టైపిస్ట్ దామెర ప్రకాశం ను శాలువా, జ్ఞాపిక తో సన్మానించి ప్రసంగించారు, సమయపాలన, అంకిత భావం ఉద్యోగ కి అవసరం అన్నారు, ఈ కార్యక్రమం లో ఉద్యోగులు తదితరాలు పాల్గొన్నారు. దైవ చితన లో కుటుంబ సభ్యల తో, స్నేహితుల తో గడపాలని కోరారు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు పాల్గొన్న ఈ సమావేశానికి ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృధ్వీరాజ్ సంయోజకులు గా వ్యవహరించారు.



# మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర ఇవ్వాలి : ఏఐకేఎఫ్ డిమాండ్



**హన్మకొండ, 07 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

మొక్కజొన్న పంటకు క్వింటాకు రూ.2400 మద్దతు ధర ఇవ్వాలని, గ్రామ స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రెడ్డి హంసా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో ఏవోకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హంసా రెడ్డి మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతులు ఉత్పత్తి ఖర్చులు పెరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన మద్దతు ధర లేక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట దెబ్బతినడంతో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పండించిన రైతులు ఇప్పుడు మార్కెట్ లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 ఉండాల్సిన చోట, వ్యాపారులు మరియు మధ్యవర్తులు కేవలం రూ.1800 లోపు ధరకు కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదని విమర్శించారు. దీంతో వ్యాపారులు, దళారులకు అవకాశం కలుగుతోందన్నారు. అందువల్ల ప్రతి గ్రామంలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి, రైతుల మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే వ్యాపారులు, దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో సాకులు చూపిస్తూ రైతుల పంటను తిరస్కరించే అధికారులపై చర్యలు తీసుకుని, భేషరతుగా మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఒక్కల కిషన్, కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లారెడ్డి, చీపురు ఓదయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలి: జడ్జి శ్రావణ స్వాతి





**హన్మకొండ, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి జి. రామలింగం సూచనల మేరకు జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్. శ్రావణ స్వాతి హాజరై ప్రసంగించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేకపోవడం మాత్రమే కాకుండా శారీరక, మానసిక, సామాజిక సంక్షేమం కలయిక అని ఆమె అన్నారు. ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పుల కారణంగా డయాబెటిస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందే నివారణ చర్యలు ముఖ్యమని తెలిపారు. ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆరోగ్య పరిరక్షణపై వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం. కవిత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. కిరణ్ సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బజన్లాల్, డీఈఏంఓ వి. అశోక్ రెడ్డి, మడికొండ ఎస్ఐ జి. రామ్ మోహన్, పల్లె దవాఖాన వైద్యాధికారులు డాక్టర్ సంతోష్, డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ గీతాకృష్ణ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ స్క్రీన్ ఎవాల్యుయేషన్ కాకతీయ విశ్వవిద్యాలయ





**(కేయూ జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అభివర్ణించారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సారథ్యంలో, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షంలో, మార్చి 7వ తేదీ సాయంత్రం ఆన్ స్క్రీన్ ఎవాల్యుయేషన్ పై నిర్వహించిన డెమో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెగ్యులర్, ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకులు మరియు అనుబంధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ, పారదర్శకత, అనుకూలత, సమయానికి ఫలితాల విడుదల లక్ష్యాలతో పాటు, నిర్వహణ మరియు వ్యవస్థాపరమైన అడ్డంకులను అధిగమించేందుకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఆన్ స్క్రీన్ ఎవాల్యుయేషన్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. డిగ్రీ, పీజీ మరియు ప్రొఫెషనల్ కోర్సులకు ఈ సంవత్సరం మార్చి నెల నుంచే అమలులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. పరీక్షల విభాగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయనున్నట్లు పేర్కొంటూ, ఇది జాతీయ విద్యా విధానం (న్ ఈ పి )లో భాగమని, అలాగే యూనివర్సిటీ న్ ఐ ర్ ఫ్ ర్యాంకింగ్ సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. విద్యార్థి ప్రవేశం నుంచి కోర్సు పూర్తి చేసి సర్టిఫికేట్ పొందే వరకు మొత్తం ప్రక్రియను ఆన్లైన్‌లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇది అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ), మల్టిపుల్ ఎంట్రీ--మల్టిపుల్ ఎగ్జిట్ విధానం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి క్రెడిట్ పాలసీలకు అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు. వరంగల్‌లో మొదటిసారిగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని, తప్పులకు ఆస్కారం లేకుండా ప్రతి ప్రక్రియను పర్యవేక్షించే విధంగా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ విధానంలో ఒక అధ్యాపకుడు మూల్యాంకనం చేయని పేపర్ ఆటోమేటిక్‌గా మరొక మూల్యాంకనాధికారికి వెళ్తుందని, రోజుకు 45 పేపర్ల మూల్యాంకనాన్ని నిర్ణయించినట్లు చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, ఈ విధానం ప్రైవేట్ యూనివర్సిటీలకు దీటుగా ఉండటమే కాకుండా, మూల్యాంకనంలో పారదర్శకతకు మరింత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ పరీక్షల వివరాలు, ఫలితాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని, పునర్మూల్యాంకనం, మూడవ మూల్యాంకనం, సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు పొందడం మరింత సులభమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు, బోధనా, ఒప్పంద మరియు పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు అధ్యాపకుల సందేహాలకు నివృత్తి కల్పించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**మడికొండలో ప్రమాదకర చెట్ల తొలగింపు, పోలీసుల చొరవకు ప్రజల ప్రశంసలు**





**మడికొండ, 07 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ--హైదరాబాద్ ప్రధాన రహదారిపై తరచూ చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నివారణకు మడికొండ పోలీసులు సమర్థవంతమైన చర్యలు చేపట్టారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలక ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డంగా పెరిగి వాహనదారులకు ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించడం ద్వారా రహదారిని మరింత సురక్షితంగా మార్చారు. ఇటీవలి కాలంలో ఈ ప్రధాన రహదారిపై ముఖ్యంగా మూల మలుపులు, యూ-టర్న్ పాయింట్ల వద్ద ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. రహదారి పక్కన పెరిగిన పెద్ద చెట్లు, పొదలు వాహనదారులకు ముందున్న రహదారి స్పష్టంగా కనిపించకుండా అడ్డుపడుతున్నాయి. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలను గమనించలేకపోవడం, ఆకస్మికంగా మలుపులు తిరగాల్సి రావడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితి స్థానిక ప్రజలు, ప్రయాణికుల్లో ఆందోళన కలిగించింది. ఈ సమస్యను గమనించిన మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు. తన సిబ్బందితో కలిసి ప్రత్యక్షంగా ప్రాంతాలను పరిశీలించి, ప్రమాదకరంగా మారిన చెట్లను గుర్తించారు. అనంతరం మెయిన్ రోడ్డుపై రొట్టెబండ ప్రాంతం, మడికొండ ఇండస్ట్రియల్ ఏరియా, అయోధ్యపురం క్రాస్ రోడ్ వంటి కీలక ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసులు స్వయంగా ముందుండి ఈ పనులు నిర్వహించడం విశేషంగా నిలిచింది. చెట్ల తొలగింపు తర్వాత రహదారి పూర్తిగా స్పష్టంగా కనిపించేలా మారింది. ముఖ్యంగా మలుపులు, యూ-టర్న్ ప్రాంతాల్లో ఇప్పుడు వాహనదారులు సులభంగా రాకపోకలు సాగించగలుగుతున్నారు. ఈ చర్యలతో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పోలీసుల చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వారు అభినందిస్తూ, ప్రజల భద్రతపై చూపుతున్న శ్రద్ధను కొనియాడారు. అలాగే, ఇలాంటి సమస్యలు ఉన్న ఇతర ప్రాంతాల్లో కూడా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి భద్రతపై అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రమాదాలను పూర్తిగా నియంత్రించగలమని స్థానికులు సూచిస్తున్నారు.

## నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు : సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష : వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు**

**రామగుండం, 07 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**




రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. వరంగల్ నగరంలోని ఇందిరా నగర్ (గరీబ్ నగర్) జిడబ్ల్యుఎంసి 16వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తయ్యింది, ఇప్పటివరకు ఎంతమేర నిధులు విడుదలయ్యాయి అనే విషయాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 20 నుండి 26 వరకు సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించనున్న నేపథ్యంలో, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ డి.ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో రౌడీ షీటర్‌కు బైండోవర్ నోటీసు

**హాజరుకావాలని ఆదేశం**

**వరంగల్, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్‌పై పోలీసులు బైండోవర్ చర్యలు చేపట్టారు. వరంగల్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డీపీఓ) కార్యాలయం నుంచి నోటీసు జారీ చేశారు. పోలీసుల ప్రకారం, గీసుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 81/2023 కింద ఐపీసీ సెక్షన్ 306 ఆర్/డబ్ల్యూ 34 ప్రకారం కేసులో సంబంధం ఉన్న వ్యక్తిపై ఈ చర్యలు తీసుకున్నారు. గతంలో జరిగిన ఘటనల ఆధారంగా ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందని భావించి ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నోటీసు ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత వ్యక్తి (రౌడీ షీటర్)ను ఏప్రిల్ 10, 2026 ఉదయం 11 గంటలకు వరంగల్ ఎస్‌డీపీఓ కార్యాలయంలో హాజరుకావాలని ఆదేశించారు. హాజరుకాని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, భవిష్యత్తులో ఎలాంటి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడబోమని హామీ ఇవ్వాల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు. ఈ విచారణలో సంబంధిత వ్యక్తి తన వాదనలు, సాక్ష్యాలు సమర్పించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తామని అధికారులు హెచ్చరించారు.




## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**అనూహ్య మలుపు తిరిగిన ఆటో డ్రైవర్ కుమారస్వామి జీవితం**

**జై భీమ్ న్యూస్/ పర్వతగిరి ఏప్రిల్ 07**



వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామానికి చెందిన కందికొండ కుమారస్వామి జీవితం అనూహ్య మలుపు తిరిగింది. కుటుంబాన్ని పోషించడానికి ఆటో నడుపుతూ సాధారణ జీవితం గడిపిన ఆయన, అనారోగ్యంతో పాటు జరిగిన ప్రమాదాల కారణంగా నేడు మంచానికే పరిమితమయ్యాడు. కొన్ని సంవత్సరాల క్రితం కుమారస్వామికి షుగర్ వ్యాధి నిర్ధారణ అయింది. అప్పటి నుంచి మందులు వాడుతూ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే ఒక రోజు ఆటోకు సంబంధించిన ఇనుప వస్తువు అతని కాలి వద్ద గాయపరచడంతో పరిస్థితి విషమించింది. ఆ గాయం ఇన్ఫెక్షన్‌గా మారి మొదట పాదం, తర్వాత తొడ వరకు వ్యాపించింది. వైద్యుల సూచన మేరకు కుడి కాలును తొడ వరకు తొలగించాల్సి వచ్చింది. ఈ దుర్ఘటన నుంచి కోలుకునేలోపే మరొక కాలు కూడా సమస్యకు గురైంది. నరాల్లో రక్త ప్రసరణ సరిగా లేకపోవడంతో ఆ కాలును కూడా మోకాలి కింద వరకు తొలగించాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కుమారస్వామి పూర్తిగా కదలలేని స్థితికి చేరుకున్నాడు. ఇప్పటివరకు ఆటో నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొచ్చిన ఆయన, ఒక్క సంవత్సరంలోనే పూర్తిగా ఆధారపడే పరిస్థితికి చేరుకోవడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. జీవనోపాధి లేక, వైద్య ఖర్చులు పెరిగిపోవడంతో కుటుంబంపై భారం మరింతగా పెరిగింది. ఈ నేపథ్యంలో దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి కుమారస్వామికి వీల్‌చైర్‌తో పాటు ఆర్థిక సహాయం అందించాలని ఆయన వినమ్రంగా కోరుతున్నారు. మనుషుల సహానుభూతి, దాతృత్వం అతని కుటుంబానికి మళ్లీ ఆశాకిరణం చూపగలదు.

## గోదావరిలో మునిగి రెండు రోజులకు దొరికిన మృతదేహం

**మంగపేట ఏప్రిల్ 07 జైభీమ్ న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన చిలుకూరి వెంకన్న స్వరూపలు హైదరాబాద్ లో బ్రతుకు దెరువు కోసం వెళ్లినారు. వారికి ఒక కుమార్తె కుమారుడు చిలుకూరి రాజుకుమార్ వాట్సాప్ ద్వారా తల్లి దండ్రులకు మెసేజ్ లొకేషన్ చేసి నేను చనిపోతున్న పెట్టి పొదుమూరు గోదావరిలో నిన్నటి రోజున దూకినారు అక్కడ ఉన్నటువంటి కొంతమంది స్థానికులు వెంటనే పోలీస్ లకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు గోదావరిలో గాలింపులు చేయగా దొరకలేదు. ఈ రోజు వారి కుటుంబ సభ్యులు గోదావరికీ వచ్చి రోదిస్తుండగా 8 గంటల సమయం లో మృత దేహం కనబడింది వెంటనే పడవ ద్వారా వెళ్ళి ఆ మృత దేహాన్ని బయటికి తీసుకొని రావడం జరిగింది. రాజుకుమార్ హైదరాబాద్ లో ప్రైవేట్ కళాశాలలో బిఎస్సి నర్సింగ్ చేస్తున్నారు చనిపోతున్నాను అని వాట్సాప్ గ్రూప్ లలో పెట్టారు చాలా సార్లు సూసైడ్ చేసుకోవాలి అనిపించింది కానీ నేను ఫ్యామిలీకి చెప్పుకోలేక ఫ్రెండ్స్ కి చెప్పుకునే వాడిని వాళ్ళు నా బాధను అర్ధం చేసుకునేవారు కానీ మా ఫ్యామిలీ మాత్రం అర్ధం చేసుకునే వారు కాదు ఎప్పుడు నన్ను తిడుతూనే ఉండేవారు అని కొన్ని వాట్సాప్ గ్రూప్ లలో పెట్టడం జరిగింది

# పంట భూముల్లో ఇండస్ట్రియల్ పార్కులా?

**దోమలో బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం, పోలీసుల నిర్బంధంపై విమర్శలు**

**వికారాబాద్, 07 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**




పంటలు పండే సారవంతమైన భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు చేయడంపై దోమ మండలంలో బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పేద రైతుల జీవనాధారాన్ని దెబ్బతీసేలా ఉందని విమర్శించారు. మంగళవారం పరిగి మండలంలో జరగనున్న మాజీ మంత్రి హరీష్ రావు పర్యటనకు వెళ్తుండగా, దోమ పోలీసులు తమను అడ్డుకొని పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో పరిస్థితులు అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) తలపిస్తున్నాయని అన్నారు. దోమ మండల బీఆర్ఎస్ నాయకులు కె. రాజిరెడ్డి, గుర్మిట్కల్ మల్లేశం, గోపాల్ గౌడ్, ఖాజా పాషా మాట్లాడుతూ -- రెండు పంటలు పండే బంగారం లాంటి భూములను లక్ష్యంగా చేసుకొని ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడం అన్యాయమని తెలిపారు. ఎకర, రెండు ఎకరాల చిన్నచిన్న భూములపై ఆధారపడి జీవిస్తున్న పేద రైతుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి పనికిరాని రాళ్ల రప్పలతో కూడిన భూములను వదిలి, సారవంతమైన పంట భూములను ఎంచుకోవడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. భూములను స్వాధీనం చేసుకొని, వాటిని అధిక ధరలకు పారిశ్రామిక వేత్తలకు అప్పగించడం ద్వారా భారీ స్థాయిలో అక్రమ లాభాలు పొందే ప్రయత్నం జరుగుతున్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు. దోమ మండలం బట్ల సందరం, పరిగి మండలం రాపోల్, కాళ్లపూర్ గ్రామాల్లో పారిశ్రామిక పార్కుల పేరుతో భూములు సేకరిస్తున్నారని, అయితే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వ భాగస్వామ్యంతో పరిశ్రమలు ఏర్పాటు చేసే ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి, కారిడార్లు ఏర్పాటు చేసి పెద్ద పరిశ్రమల యజమానులకు కట్టబెట్టి లాభాలు పొందడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, వారి భూములను బలవంతంగా తీసుకోవడం సరైన విధానం కాదని, వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల జీవనోపాధిని కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కందుల సంజీవరెడ్డికి ఘన సన్మానం



**హన్మకొండ, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీలో ఇటీవల స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపికైన కందుల సంజీవరెడ్డిని సంఘం సభ్యులు మంగళవారం హనుమకొండ రాంనగర్‌లోని కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కందుల సంజీవరెడ్డి పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగిగా సేవలందిస్తూ 1990 నుండి 2020 వరకు ఉద్యోగ సంఘ నాయకుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా విశేష సేవలు అందించారు. ఆయన నాయకత్వ పటిమను, అనుభవాన్ని గుర్తించిన టి.ఎస్.జి.ఆర్.ఇ.ఎ రాష్ట్ర కమిటీ ఆయనను రాష్ట్ర కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నగరశాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి శ్రీరాములు, సభ్యులు సదానంద చారి, నరసింహ చారి, రాజశేఖరం, సమ్మయ్య, ఖాజానయీముద్దీన్, శేషయ్య తదితరులు సంజీవరెడ్డిని శాలువాతో, పూలదండతో సత్కరించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతను అప్పగించినందుకు సంజీవరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై వరంగల్ ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు

**జైలు శిక్షలు, భారీ జరిమానాలు**




**వరంగల్, ఏప్రిల్ 7 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ నగరంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలతో, ఏసీపీ ట్రాఫిక్ శ్రీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా, వారిలో ఇద్దరు అధిక మోతాదులో మద్యం సేవించినట్లు గుర్తించారు. వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ రాజశేఖర్ రెడ్డి ఎదుట హాజరుపరచగా, పరుస ప్రవీణ్ కుమార్, చీరాల తిరుపతిలకు రెండురోజుల జైలు శిక్ష విధించి, హుజూరాబాద్ సబ్ జైలుకు తరలించారు. అదేవిధంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒకరికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజ్ నిధి రూ.1000 జరిమానా విధించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ 19 మందికి కలిపి రూ.30,500 జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. సుజాత తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై నిరంతరం కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవబోతున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఓవైపు మండుతున్న ఎండలు, మరోవైపు వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో విచిత్రమైన పరిస్థితి నెలకొననుంది. దక్షిణ కోస్తాంధ్ర, బంగాళాఖాతంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, రాయలసీమ మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం నెలకొంది. రెడ్ అలర్ట్ జిల్లాల జాబితా: శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉంది. భారీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. వడగాల్పులు: నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మనుబోలు, చిల్లకూరు, గూడూరు మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురిసే జిల్లాలు: భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం. మోస్తరు వర్షాలు: సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఉండకూడదని అధికారులు హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులను గమనించి అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. కోతకు వచ్చిన పంటలు, ఆరబోసిన ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## ఐపీఎల్ టికెట్ల మోసం: టెక్కీకి రూ.1.46 లక్షల టోకరా



ఐపీఎల్‌కు ఉన్న విపరీతమైన క్రేజ్‌ను సైబర్ నేరగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. బెంగళూరులో జరిగిన ఓ ఘటనే ఇందుకు నిదర్శనం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మధ్య జరిగిన మ్యాచ్ టికెట్లు ఇప్పిస్తానని నమ్మించి, ఓ టెక్కీ నుంచి ఏకంగా రూ.1.46 లక్షలు కాజేశాడో కేటుగాడు. బెంగళూరులోని బి. నారాయణపురకు చెందిన 25 ఏళ్ల బాధితుడు ఈ మోసంపై మహదేవపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల ప్రకారం, ఇన్‌స్టాగ్రామ్‌లో సుమిత్ బిస్వాల్ అనే వ్యక్తి తనను చిన్నస్వామి స్టేడియం టికెట్ కౌంటర్‌లో సీనియర్ సూపర్‌వైజర్‌గా పరిచయం చేసుకున్నాడు. మొదట రెండు టికెట్లను రూ.3,700 చొప్పున ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ తర్వాత అసలు మోసం మొదలుపెట్టాడు. రీఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్, అదనపు ఐడీ కార్డులు, ఫుడ్ కూపన్లు అంటూ రకరకాల సాకులు చెప్పి విడతలవారీగా డబ్బులు వసూలు చేశాడు. బాధితుడు తన బ్యాంకు ఖాతా లిమిట్ అయిపోవడంతో, తల్లి ఖాతా నుంచి కూడా డబ్బు బదిలీ చేశాడు. నమ్మకం కోసం ఫేక్ ఈ-మెయిల్ కన్ఫర్మేషన్ పంపి, స్టేడియం గేట్ నెం.10 వద్దకు వస్తే టికెట్లు అందుతాయని చెప్పాడు. అయితే, ఎంతసేపటికీ టికెట్లు రాకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఐపీఎల్ వంటి ఈవెంట్ల టికెట్లను అధికారిక వెబ్‌సైట్లు లేదా యాప్‌ల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని, సోషల్ మీడియాలో వచ్చే ఆఫర్లను నమ్మవద్దని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.

## ఆసీస్ మహిళా క్రికెటర్ ను పెళ్లాడిన ఇంగ్లండ్ మహిళా క్రికెటర్!

ఇంగ్లండ్ మహిళా క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ ఓ ఇంటివారయ్యారు. తన చిరకాల ప్రేయసి, ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెటర్ పీపా క్లియరీని ఆమె వివాహం చేసుకున్నారు. ఏప్రిల్ 4న పశ్చిమ ఆస్ట్రేలియాలో వీరి వివాహం జరిగింది. ఈ విషయాన్ని అమీ జోన్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "04.04.26 ది బెస్ట్ డే" అనే క్యాప్షన్‌తో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. మహిళల బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్)లో పెర్త్ స్కార్చర్స్ జట్టుకు ఆడుతున్న సమయంలో అమీ జోన్స్, పీపా క్లియరీ మధ్య పరిచయం ఏర్పడింది. ఈ స్నేహం ప్రేమగా మారడంతో 2022 నుంచి డేటింగ్‌లో ఉన్నారు. గత ఏడాది జులైలో వీరి నిశ్చితార్థం జరిగింది. తాజాగా ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ప్రస్తుతం వీరిద్దరూ ఇంగ్లండ్‌లోని లఫ్‌బరోలో కలిసి నివసిస్తున్నారు. వీరి వివాహ వేడుకకు ఇంగ్లండ్ క్రికెటర్లు నాట్ సివర్-బ్రంట్, కేథరిన్ బ్రంట్ బ్రైడ్స్‌మెయిడ్స్‌గా హాజరవడం విశేషం. ఇటీవలి కాలంలో మహిళా క్రికెట్‌లో స్వలింగ వివాహాలు సాధారణమయ్యాయి. ఇప్పటికే నాట్ సివర్-కేథరిన్ బ్రంట్ (ఇంగ్లండ్), డేన్ వాన్ నికెర్క్-మరిజాన్ కాప్ (దక్షిణాఫ్రికా) వంటి పలువురు స్టార్ క్రికెటర్లు వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. అమీ జోన్స్ ఇంగ్లండ్ జట్టులో కీలక ప్లేయర్‌గా కొనసాగుతుండగా, పీపా క్లియరీ ఆస్ట్రేలియా దేశవాళీ సర్క్యూట్‌లో బౌలర్‌గా రాణిస్తున్నారు.




## సిడ్నీలో డేవిడ్ వార్నర్ అరెస్ట్.. ఎందుకంటే?




ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సిడ్నీ పోలీసులు అరెస్టు చేశారు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా మీడియాలో కథనాలు వచ్చాయి. మారుబ్రాలో పోలీసులు రోడ్డుపై బ్రీత్ టెస్టింగ్‌ను నిర్వహిస్తుండటం చూసిన వార్నర్ తన కారును రోడ్డు పక్కన పార్కు చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతడికి బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేయగా పరిమితికి మించి మద్యం సేవించినట్లు తేలింది. అతని రక్తంలో ఆల్కహాల్ స్థాయి 0.104గా నమోదైంది. ఆస్ట్రేలియాలోని నిబంధనల ప్రకారం అతను పరిమితి కంటే రెట్టింపు మద్యం సేవించాడు. దీనితో మారుబ్రా పోలీసు అధికారులు వార్నర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, అనంతరం బెయిల్‌పై విడుదల చేశారు. ఈ కేసుకు సంబంధించి వార్నర్ వచ్చే నెలలో కోర్టు ఎదుట హాజరు కావాల్సి ఉంటుంది.

## ధురంధర్ 2పై కోహ్లీ రివ్యూ.. ఇప్పటివరకు ఇలాంటి సినిమా చూడలేదంటూ ప్రశంసలు!

భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇటీవలే విడుదలైన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ధురంధర్ 2'పై ప్రశంసల వర్షం కురిపించాడు. సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, భారతదేశంలో ఇంతటి అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని తానెప్పుడూ చూడలేదని పేర్కొన్నాడు. "ఈ రోజు సినిమా చూశాను. ఇండియాలో ఇలాంటి సినిమాటిక్ అనుభవాన్ని నేనెప్పుడూ చూడలేదని ధైర్యంగా చెప్పగలను. దాదాపు 4 గంటల పాటు ఒక్క క్షణం కూడా కనురెప్ప వాల్చకుండా చూశాను. దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభ, నమ్మకం ఈ సినిమాలో కనిపిస్తున్నాయి. మీకు నా హ్యాట్సాఫ్. మీరు ఒక జీనియస్. నటీనటులందరూ అద్భుతంగా చేసినా, రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాతో మరో స్థాయికి చేరుకున్నాడు. ఆయన నటన అద్భుతం" అని కోహ్లీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. కోహ్లీ భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ చిత్రంపై ప్రశంసలు కురిపించింది. దాదాపు 4 గంటల నిడివి ఉన్నప్పటికీ, సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందని పేర్కొంటూ, దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను, రణ్‌వీర్ సింగ్ నటనను ఆమె కొనియాడింది. వసూళ్ల విషయానికొస్తే, 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. జియో స్టూడియోస్ విడుదల చేసిన లెక్కల ప్రకారం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1622 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దేశీయంగా రూ. 1041 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించింది. యాక్షన్, జాతీయవాదం వంటి అంశాలతో రూపొందిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహణ

### ఆరోగ్యంపై అవగాహనకు ప్రాధాన్యం

**వరంగల్, 07 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంజీఎం నర్సింగ్ కాలేజీ వద్ద జెండా ఊపి ప్రారంభించిన ర్యాలీ, ఎంజీఎం సెకండ్ గేట్ నుంచి ఎంజీఎం సర్కిల్ వరకు కొనసాగింది. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి, పాల్గొన్నవారి ద్వారా ఆరోగ్య అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. తదుపరి ఐఎంఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో విజ్ఞానానికి అండగా నిలుద్దాం -- ఆరోగ్యం కోసం కలిసి పని చేద్దాం అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ, మానవ జీవితం అమూల్యమైందని, ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ప్రశాంతత, శారీరక శ్రమ, సమతుల్య ఆహారం పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. జీవనశైలిలో మార్పులు లేకపోవడం వల్లే అనేక వ్యాధులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలపై పూర్తి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర అలవాట్లు పాటించడం ద్వారా సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను నివారించవచ్చని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం పెంపొందుతుందని తెలిపారు. ఆరోగ్య కార్యక్రమాల విజయానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంజీఎం, రీజనల్ కంటి దవాఖాన సూపరింటెండెంట్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఎంజీఎం నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# హసన్‌పర్తి యూపిహెచ్‌సీలో ఆశా డే ఘనంగా నిర్వహణ

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర దిశానిర్దేశం





**హన్మకొండ జిల్లా/హసన్‌పర్తి, ఏప్రిల్ 07, 2026 (జై భీమ్ న్యూస్):**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి యూపిహెచ్‌సీలో ఆశా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన యూపిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాం భార్గవ్ మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రాముఖ్యత, వాటి సమర్థవంతమైన అమలు, గ్రామస్థాయిలో వాటి ప్రభావంపై సమగ్రంగా వివరించారు. తల్లి-శిశు ఆరోగ్యం, సంపూర్ణ టీకాల కార్యక్రమం, పోషకాహారం, సంక్రమణ వ్యాధుల నియంత్రణతో పాటు జీవనశైలి వ్యాధుల నివారణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని ప్రజల ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన సేవలను సమయానికి అందించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ కార్యక్రమాలను 100 శాతం ఫలితాలతో విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టీకాల నిర్వహణ, వ్యాధుల నిర్ధారణ, చికిత్స, ఫాలోఅప్ వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, డాక్టర్ కృత్తిక రెడ్డి, డాక్టర్ సురేష్, డాక్టర్ మల్లేష్, డాక్టర్ మానస, డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ విజయ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఆరోగ్య సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలపై సూచనలు చేశారు. హెడ్ నర్స్ బేబీ ప్రసూన, ఫార్మసిస్ట్ అజిత, ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్, సూపర్వైజర్లు లచ్చులు, రుతమ్మ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు సంతోష్, ఇంద్రరెడ్డి, నాగయ్య, మోసిన్ తదితరులు, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని నిర్ణయించారు. గ్రామస్థాయిలో ఆరోగ్య సేవల విస్తరణ, ప్రజల్లో అవగాహన పెంపు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# యువత - ఆరోగ్యం - చైతన్యం-మహిళలకు ఆరోగ్యమే అతిపెద్ద సంపాదన






### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**తేదీ:07.04.2025 (వరంగల్ జై భీమ్ న్యూస్)**


ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ హాజరయ్యారు. వరం గల్ జిల్లా (తూర్పు) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపు లో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "విద్యార్థినులైన మీరు దేశ భవిష్యత్తు. విద్యార్థినులు శారీరకంగా, మానసికముగా దృఢంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధించుకోగలరు అని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రాథమిక బాధ్యత. నేటి యువతలో, ముఖ్యంగా కళాశాల విద్యార్థినులలో రక్తహీనత సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఈ సమస్యలు వస్తున్నాయి అని సూచించారు. ఆకుకూరలు, పండ్లు, పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం అంటే కేవలం రోగాలు లేకపోవడం కాదు, మానసిక ప్రశాంతత కూడా అని తెలిపారు. ఒత్తిడిని అధిగమించడానికి యోగా, ధ్యానం చేయండి. అలాగే, మహిళలకు చట్టం కల్పించిన రక్షణలు, హక్కుల పట్ల అవగాహన ఉండాలి. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థ (డిల్సా ) మీకు అండగా ఉంటుందని తెలిపారు. కళాశాలల్లో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం వల్ల విద్యార్థినులకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు అందుతాయి. ఏదైనా చిన్నపాటి ఆరోగ్య సమస్య ఉన్నా ప్రారంభంలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టవచ్చు. ఈ శిబిరాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఆరోగ్యం విషయంలో వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు నేర్చుకున్న ఆరోగ్య సూత్రాలను మీ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి వివరించి సామాజిక బాధ్యతను నెరవేర్చాలి. చదువు ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ఆరోగ్యమే మీరు సంపాదించుకోగలిగే అతిపెద్ద ఆస్తి" అని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం సాయికుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.ఇఫ్తాకర్ అహ్మద్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, నేత్ర వైద్యులు డా.ఐశ్వర్య, ఇ.యన్.టి. డా.మౌనిక, డా.రమ్య, మెడికవర్ హాస్పిటల్ నుండి సీనియర్ గైనకాలజిస్ట్ అమతుల్ హఫ్సా, దంత వైద్యులు తబస్సుమ్ అఫ్సాన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ డిమాండ్

### గ్రాంట్ పెంపుపై ప్రభుత్వానికి వినతి

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ (మా ) రాష్ట్ర ప్రభుత్వానికి కీలక వినతిని సమర్పించింది. సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఇచ్చిన ప్రతినిధిత్వంలో, ప్రస్తుతం అమల్లో ఉన్న "ఆఫీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ స్కీమ్" కింద అందిస్తున్న ?4 లక్షల ఆర్థిక సహాయం సరిపోవడం లేదని పేర్కొన్నారు.మాదిగ సమాజానికి చెందిన తొలి తరం న్యాయవాదులు అనేక వృత్తిపరమైన సవాళ్లు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ తెలిపింది. పెరుగుతున్న అద్దెలు, హై-స్పీడ్ ఇంటర్నెట్ ఖర్చులు, డిజిటల్ లీగల్ డేటాబేస్‌లు, లైబ్రరీ పుస్తకాలు,మరియు కార్యాలయ ఫర్నిచర్ వంటి అవసరాల దృష్ట్యా ?4 లక్షల గ్రాంట్ చాలదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో,ఆఫీస్ స్థాపన కోసం ఇచ్చే గ్రాంట్‌ను ?4 లక్షల నుంచి ?10 లక్షలకు పెంచాలని మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది.ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా న్యాయవాదులు కార్యాలయాలను ఏర్పాటు చేసుకునేందుకు ఇది అవసరమని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఈ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించి, మాదిగ న్యాయవాదుల అభివృద్ధికి సహకరించాలని అసోసియేషన్ ఆకాంక్ష వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమం లో మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోమలపల్లి శివకాంత్, అడ్వయిజర్ లాయర్ మల్లన్న మరియు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరపాగ పరశురామ్. మరియు కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.



# ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మావిగన్' వ్యాఖ్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యజమాని, ప్రముఖ పాత్రికేయుడు రాధాకృష్ణ తన వీకెండ్ కామెంట్ లో విశ్లేషణ చేశారు. ఈ కథనం అటు ఏబీఎన్ ఛానల్ లో, ఇటు ఆంధ్రజ్యోతి దినపత్రికలో కొత్త పలుకు కాలమ్ లో ప్రచురితమైంది. ఇందులో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ క్యాడర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏపీ మహిళలను అవమానించారంటూ రాధాకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో ఉన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ ఆఫీసును ముట్టడించేందుకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆఫీసు వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేయడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. సమీపంలోనే అపోలో ఆసుపత్రి ఉండడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా వైసీపీ శ్రేణులు వినిపించుకోలేదు. నిరసనకారులు వైసీపీ నేత అంబటి రాంబాబు నేతృత్వంలో ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుస్తోంది.

# మచిలీపట్నంలో మరగుజ్జు యువకుడ్ని ప్రేమించి పెళ్లాడిన యువతి

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ప్రేమకు రూపురేఖలు అడ్డుకావని నిరూపిస్తూ ఓ వినూత్న వివాహం జరిగింది. తాను చిన్నప్పటి నుంచి ప్రేమించిన మరుగుజ్జు యువకుడిని, కుటుంబ సభ్యులను ఎదిరించి మరీ ఓ యువతి పెళ్లి చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా ఆసక్తిని రేకెత్తించింది. వివరాల్లోకి వెళితే... మచిలీపట్నానికి చెందిన వేముల శశి, గౌసియా 9వ తరగతి నుంచే ప్రేమించుకుంటున్నారు. శశి జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, గౌసియా ఫార్మసిస్ట్‌గా స్థిరపడింది. వీరి స్నేహం కొన్నేళ్ల క్రితం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకొని జీవితాంతం కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. అయితే, వీరి వివాహానికి గౌసియా కుటుంబ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. శశి మరుగుజ్జు కావడంతో ఈ పెళ్లికి అంగీకరించేది లేదని కరాఖండిగా చెప్పారు. అయినప్పటికీ, గౌసియా తన ప్రేమను వదులుకోలేదు. కుటుంబ సభ్యుల ఇష్టానికి వ్యతిరేకంగా వెళ్లి శశిని వివాహం చేసుకుంది. అనంతరం తమకు కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ఈ నవ దంపతులు ఇరుకుదురుపేట పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు ఇరు కుటుంబాల వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. తమ ప్రేమను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉన్న ఈ జంటకు పలువురు మద్దతు తెలుపుతున్నారు.

# అమరావతి అజేయంగా వెలుగొందుతుంది

**అమరావతి, జై భీమ్ న్యూస్**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అమరావతిని ఏకైక రాజధానిగా ఆమోదించడం, కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఒక చారిత్రాత్మక క్షణమని బాలకృష్ణ పేర్కొన్నారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, మన రాష్ట్ర భవిష్యత్తుకు ప్రతీక అని ఆయన అన్నారు. అమరావతి రైతుల సహనం, త్యాగం, నిబద్ధత వల్లే ఈ రోజు ఈ చారిత్రాత్మక క్షణం సాధ్యమైందని, ఇది వారి విజయమని కొనియాడారు. అమరావతి కోసం ఎన్నో కష్ట నష్టాలు ఎదొర్కొని మొక్కవోని దీక్షతో స్ఫూర్తి దాయకమైన పోరాటం చేసిన అమరావతి ప్రాంత ఆడపడుచులకు, వారికి అన్నివిధాల సహకరించిన వారికి, మీడియా మిత్రులకు, ప్రతిఒక్కరికి తన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి చట్టపరమైన గుర్తింపు లభించడం చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగిన ఘట్టమని అన్నారు. రాజధాని కల సాకారం చేయడంలో సహకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీల ఎంపీలకు ధన్యవాదాలు చెప్పారు.

# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!




వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

## అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే




శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

జై భీమ్
POWER OF PEOPLE



# ‘పంజా’ నుంచే శేష్ ను గమనిస్తున్నా: వెంకటేశ్

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం ‘డెకాయిట్’. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రీ-రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విక్టరీ వెంకటేశ్, చిత్ర బృందంపై ప్రశంసలు కురిపిస్తూ సినిమా విజయంపై ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ, అడివి శేష్‌ను తాను ‘పంజా’ సినిమా సమయం నుంచే గమనిస్తున్నానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “పంజాలో శేష్‌ను చూసినప్పుడే అతను భవిష్యత్తులో మంచి నటుడు అవుతాడని నాకు అనిపించింది. ప్రతి సినిమాతో తనను తాను నిరూపించుకుంటూ ఎదుగుతున్నందుకు సంతోషంగా ఉంది” అని వెంకటేశ్ అన్నారు. ‘డెకాయిట్’ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి మాట్లాడుతూ, ఆమె ముఖంలో అద్భుతమైన హావభావాలు పండుతాయని, ఆమె నటన ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని కొనియాడారు. ఎంతో ప్యాషన్‌తో, క్రమశిక్షణతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత సుప్రియ యార్లగడ్డను వెంకటేశ్ ప్రత్యేకంగా అభినందించారు. తాను ఈ వేడుకకు సుప్రియతో పాటు తనకు ఇష్టమైన సురేంద్ర మామయ్య కోసం వచ్చానని చెప్పడం అందరినీ ఆకట్టుకుంది.

# అల్లరి నరేశ్ ‘కనక దుర్గ’..

**కెమెరా స్విచాన్ చేసిన కొణిదెల సురేఖ**



విలక్షణ నటుడు అల్లరి నరేశ్ హీరోగా ‘కనక దుర్గ’ అనే కొత్త చిత్రం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సురేఖ కొణిదెల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన నిర్మాణ సంస్థ అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్న ఈ భక్తి ప్రధాన యాక్షన్ చిత్రానికి బీవీఎస్ రవి కథను అందించారు. ఇందులో కాజల్ చౌదరి హీరోయిన్‌గా, సుబ్బరాజు కీలక పాత్రలో నటించనున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, మెగాస్టార్ చిరంజీవి అర్ధాంగి కొణిదెల సురేఖ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్వప్న దత్ గౌరవ దర్శకత్వం వహించారు. భక్తి, యాక్షన్, భావోద్వేగాల కలయికగా ఈ సినిమా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం తెలిపింది. ఈ కార్యక్రమానికి అల్లు అరవింద్‌తో పాటు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హరీశ్ శంకర్, ప్రశాంత్ వర్మ, కోన వెంకట్, స్వప్న దత్ వంటి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. దక్షిణ భారతంలో తమ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ, ఇప్పుడు ‘కనక దుర్గ’తో తెలుగులోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. తెలుగు నేల ఆధ్యాత్మికతతో ముడిపడి ఉన్న కథతో తమ ప్రయాణం మొదలవ్వడం ప్రత్యేకమని టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాతలు బీవీఎస్ రవి, అజిత్ ఠాకూర్ పేర్కొన్నారు. అమ్మవారిపై ఉన్న భక్తితో పాటు, ఒక మనిషి ఉన్నత శక్తిని ఎదుర్కొన్నప్పుడు ఏం జరుగుతుందనే కథాంశంతో ఈ సినిమా ఉంటుందని దర్శకుడు ప్రదీప్ మద్దాలి వివరించారు.

# సినిమాల్లోకి దేవయాని కూతురు.. తెలుగు ‘కోర్టు’ రీమేక్‌తో ఎంట్రీ!

ఒకప్పటి ప్రముఖ నటి దేవయాని వారసురాలు సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. ఆమె చిన్న కుమార్తె ప్రియాంక రాజ్ కుమారన్ నటిగా తన ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. విశేషమేమిటంటే.. ఆమె తొలి చిత్రం 2024లో తెలుగులో వచ్చిన ‘కోర్టు’ సినిమాకు తమిళ రీమేక్ కావడం. పోక్సో చట్టంపై అవగాహన కల్పించే సామాజిక సందేశంతో ఈ చిత్రం రూపొందుతోంది. తెలుగు సినిమా ‘కోర్టు’ ఆధారంగా తమిళంలో ‘రంజన్: ది అడ్వకేట్’ పేరుతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు త్యాగరాజన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఆయన కుమారుడు జీన్స్ ప్రశాంత్ కథానాయకుడిగా నటిస్తున్నారు. తెలుగు మాతృకలో శ్రీదేవి పోషించిన కథానాయిక పాత్రను ప్రియాంక పోషించనుంది. ఈ సినిమా ప్రారంభోత్సవం సోమవారం చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ చిత్రంతోనే నిర్మాత ఎస్. కదిరేశన్ కుమారుడు హరి కూడా నటుడిగా పరిచయం అవుతుండటం గమనార్హం. తెలుగులో హర్ష్ రోషన్ పోషించిన పాత్రను హరి చేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన దేవయాని, తన కుమార్తెను చిత్ర పరిశ్రమకు పరిచయం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. తన కూతురు తప్పకుండా రాణిస్తుందన్న నమ్మకాన్ని ఆమె వెలిబుచ్చారు. ఈ వేడుకకు నటుడు విశాల్, దర్శకుడు వెట్రిమారన్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.



# హీరో విజయ్‌పై ఐశ్వర్య రాజేశ్ ప్రశంసలు

దక్షిణాదిలో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య రాజేశ్... తాజాగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తరుణంలో ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ ఐశ్వర్య చేసిన ఈ కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. విజయ్ ఎప్పుడూ ఇతరుల గురించి తప్పుగా మాట్లాడరని, తన పని తాను చేసుకుంటూ వెళతారని ఐశ్వర్య తెలిపారు. బయట ఎంతమంది విమర్శలు చేసినా, నెగెటివ్‌గా మాట్లాడినా ఆయన అవేమీ పట్టించుకోకుండా తన లక్ష్యం వైపు సాగిపోతారని ఆమె పేర్కొన్నారు. ఈ లక్షణమే ఆయనను అందరికంటే ప్రత్యేకం చేస్తుందని అభిప్రాయపడ్డారు. “విజయ్ సార్‌కు తన అభిమానులే ప్రపంచం. వారిని ఎలా సంతోషపెట్టాలో ఆయనకు బాగా తెలుసు” అని ఐశ్వర్య కొనియాడారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా తన వారి కోసం ఆయన నిలబడతారని, నేటి యువతకు ఆయన ఒక గొప్ప రోల్ మోడల్ అని ఆమె ప్రశంసించారు. సినిమాల విషయానికి వస్తే... ఆమధ్య వెంకటేశ్ సరసన నటించిన ‘సంక్రాంతికి వస్తున్నాం’ అనే సినిమాతో ఐశ్వర్య భారీ విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం తిరువీర్‌తో కలిసి ‘ఓ సుకుమారి’ అనే చిత్రంలో నటిస్తూనే, మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.